
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగులాంబ
గద్వాల
శనివారం, 19 ఆగస్టు 2017, పేజీలు:20





వెలవెలబోతున్న జూరాల గేట్లు

నిలిచిన ఉత్పత్తి

వర్షాభావం ఎఫెక్ట్

విద్యుత్ ఉత్పత్తి నిలిపేసిన జూరాల జల విద్యుత్ కేంద్రం


- కలిసిరాని వర్షాకాలం
- జూరాల నుంచి ఒక్క చుక్క కూడా రాని వైనం
- ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా నిలిచిన విద్యుదుత్పత్తి
- సాగు, తాగునీటి అవసరాలకు మాత్రమే నీటి విడుదల
- గత సంవత్సరం రికార్డు స్థాయిలో జనరేట్

జూరాల ప్రాజెక్టు వద్ద విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. నారాయణపూర్ నుంచి నీటి చేరికలు లేక.. జిల్లాలో సక్రమంగా వర్షాలు పడక పీజేపీలో కరెంట్ ఉత్పత్తిని ఆపేశారు. సాధారణంగా ప్రతియేటా జూన్‌లో ప్రారంభమై అక్టోబర్ వరకు విద్యుదుత్పత్తి కొనసాతుంది. అయితే ఈ సారి వర్షా భావ పరిస్థితులు వెంటాడడంతో ఇంతవరకు జూరాల ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టానికి కూడా చేరుకోలేదు. మరోవైపు కర్ణాటక నుంచి కూడా ఆశిం చిన మేర వరద ప్రవాహం లేదు. ఇటు వర్షాలు లేక.. పైనుంచి నీరు రాక విద్యుదుత్పత్తికి శరాఘాతంగా మారింది. గత సంవత్సరం రికార్డు స్థాయిలో విద్యుత్ జనరేట్ కాగా ఈ సారి ముందు గానే ఉత్పత్తి నిలిచిపోవడం గమనార్హం.

వివరాలు 2వ పేజీలో...

సంవత్సరం వారీగా ఉత్పత్తి అయిన జల విద్యుత్తు వివరాలు

సంవత్సరం	మెగా యూనిట్లలో
2008-09	126.396
2009-10	242.630
2010-11	127.65
2011-12	209.552
2012-13	138.208
2013-14	270.844
2014-15	224.672
2015-16	31.57
2016-17	212.205
2017-18	నిల్ (0)



వేయి భావాల ప్రతి రూపం ఓ చిత్రం. ఏళ్ల నాటి జ్ఞాపకాలకు పదిలం ఓ దృశ్యం. మాటల్లో చెప్పలేని అద్భుతాలను ఆవిష్కరిస్తూ.. వింతలు, విచిత్రాలను బంధిస్తూ.. ముందుకు సాగుతున్నదే ఫొటోగ్రఫీ. ప్రకృతి అందాలను పంచుతూ.. పర్యావరణ ప్రేమికుల మనసు దోచుకునే ప్రతిబింబాలను పరిచయం చేస్తూ.. తమ ప్రతిభకు అద్దం పడుతున్న ఫొటోగ్రాఫర్లను ఎవరైనా సరే అభినందించాల్సిందే. తన భావాలను ఎదుటి వ్యక్తులకు అర్థమయ్యేలా ఫొటోలో చూపుతూ.. ఎన్నో హృదయాలను చలింపచేస్తూ మన్ననలు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ల సేవలు నిజంగా అద్భుతం, అనిర్వచనీయం.

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



10,11

చెట్లలో నుంచి తొంగి చూస్తున్నట్టుగా ఉన్న సూర్యుడు

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రిలో చేర్పించిన స్కూల్ యాజమాన్యం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి భరత్


ఓ ప్రైవేట్ స్కూల్ పీఈటీ నిర్వాకమిది. పుస్తకం చింపాడని చితకబాదడంతో విద్యార్థి స్పృహ కోల్పోయి ఆసుపత్రిపాలు కావాల్సి వచ్చింది. ఈ ఘటన గద్వాల జిల్లా కేంద్రంలో జరిగింది.

7లో

ఆల్మట్టి డ్యాం నిండుకుండను తలపిస్తోంది. ఇక్కడ నీళ్లు నిండా ఉన్నా గద్వాల జిల్లా ప్రజలకు మాత్రం కన్నీళ్లు తప్పడం లేదు. ఆల్మట్టి నుంచి చుక్క నీటి విడుదల లేకపోవడం.. జూరాల పరివాహక ప్రాంతంలో సరైన వర్షాలు లేకపోవడం వెరసి ఇక్కడి రైతాంగానికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. జూరాల కింద సాగవుతున్న పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు తాగునీటి కష్టాలు కూడా తప్పేట్టుగా లేవు. తెలంగాణ ప్రభుత్వం 15 టీఎంసీలు విడుదల చేయాలని కోరుతున్నా కర్ణాటక ఇసుమంతైనా స్పందించకపోవడం ఆందోళన కలిగించే విషయం.

ఆల్మట్టి నిండా నీళ్లు.. మనకు కన్నీళ్లు

4లో



నిండుకుండలా ఉన్న ఆల్మట్టి

అథ్లెటిక్స్‌లో అదరహో..

రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన చిన్న తాండ్రపాడు పాఠశాల విద్యార్థులు

అయిజ: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు అయిజ మండలం చిన్న తాండ్రపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. చదువులోనే కాదు క్రీడలలో ముందుంటామని నిరూపిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. వెంకటేష్, పీఈటీ మధు, ఉపాధ్యాయుల కృషి వల్లే ఇంతటి విజయాన్ని సాధించామని విద్యార్థులు తెలిపారు. అధికార, ప్రజాప్రతినిధుల తోడ్పాటు, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల అభివృద్ధితోపాటు క్రీడలలో రాణించగలుగుతున్నామని విద్యార్థులు వివరించారు.

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

కబడ్డీ, ఖోఖో బాలికల విభాగంలో వెంకటేశ్వరీ, శ్రీలక్ష్మీ, పరిమళ, గాయత్రి, శ్యామల, శాంతి, ఉష, బాలుర విభాగంలో రాజశేఖర్, రాకేష్, వెంకటేష్, వీరేష్, వెంకట్రాములు, అంజి, శేఖర్‌లు రాణిస్తున్నారు. వాలీబాల్ లో ఉపేంద్ర, విక్రమ్‌లు ఉన్నారు. అథ్లెటిక్స్ పరుగుపోటీ, లాంగ్ జంప్‌లో రాష్ట్రస్థాయిలో రాకేష్ రాణించారు. షాట్‌పుట్‌లో జావెలిన్‌త్రో నందు వెంకటేష్ త్వరలో జిల్లా స్థాయి క్రీడలలో ఆడబోతున్నారు. పూర్వ విద్యార్థులయిన తిరుమలేష్ కేరళలో జాతీయస్థాయిలో పరుగుపందెంలోను, రవి ఖమ్మం జిల్లాలో జరిగిన జావెలిన్‌త్రో నందు ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు.



పాఠశాల క్రీడాకారులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీ



గోల్డ్‌మెడల్ సాధించిన పాఠశాల విద్యార్థులు

అందరి సహకారంతోనే..



క్రీడలలో రాణించగలుగుతున్నామంటే కుటుంబం, పాఠశాల నుండి సహకారం అందుతుంది. అందులో భాగంగానే ఖోఖో, కబడ్డీ క్రీడలతో పాటుగా షాట్‌పుట్, జావెలిన్ త్రోలో సైతం రాణించి జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటున్నాం. చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కారణంగా బహుమతులు తీసుకొన్నాం.

గాయత్రి 10 వ తరగతి విద్యార్థి

తోడ్పాటుతో రాణించగలిగాను



పాఠశాలలో, ఇంట్లో వారి ప్రోత్సాహం కారణంగా రాష్ట్రస్థాయి లో రాణించి గోల్డ్ మెడల్ సాధించగలిగాను. ఖమ్మంలో 2016 సంవత్సరంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలు కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచి గోల్డ్‌మెడల్ సాధించాను. జాతీయస్థాయి పాఠశాల క్రీడలు 2016 లో చెన్నైలో జరిగిన అథ్లెట్స్ షాట్ పుట్‌లో శ్రీకాకుళంలో జావెలిన్ త్రో, షాట్‌పుట్ లో ప్రతిభ కనబరిచాను.

రవి, గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి

జాతీయ స్థాయిలో రాణిస్తున్నాం



ఈ పాఠశాల విద్యార్థి తిరుమలేష్ క్రీడలలో జాతీయస్థాయికి ఎదిగాం. 100 మీటర్ల పరుగుపందెం, రిలే రన్నింగ్‌లో 2015లో కేరళలో జాతీయస్థాయిలో పాల్గొన్నాం. 80 మీటర్ల హర్డిల్స్ నందు ఖమ్మంలో 2014 పాల్గొని కాంస్య పతకం సాధించారు. మంచిర్యాలలో 2015 లో జరిగిన కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలలో 3 వ స్థానం పొందాము. 2016 వైజాగ్‌లో జాతీయస్థాయిలో పాల్గొన్నాం.

జాతీయ స్థాయి క్రీడాకారుడు

తోడ్పాటు అందించాలి



తోడ్పాటు అందిస్తే క్రీడలలో పూర్తిస్థాయిలో రాణించగలుగుతాం. క్రీడా సామగ్రి, ఆర్థిక తోడ్పాటు అందిస్తే తాండ్రపాడు కు కీర్తి పతాకస్థాయికి తీసుకెళ్తాం. అండర్ 14 విభాగంలో ఆదిలాబాద్‌లో జరిగిన పరుగు పందెంలోనూ కొత్తూరులో జరిగిన పాఠశాల క్రీడలలో ప్రథమ స్థానంలో నిలిచాం. త్వరలో జరుగు జిల్లాస్థాయి పాఠశాల క్రీడలలో పాల్గొనబోతున్నాం.

రాకేష్, 10 వ తరగతి విద్యార్థి

తోడ్పాటు అవసరం



క్రీడలకు అవసరమైన క్రీడా సామగ్రి ఆర్థిక సహకారం అందించగలిగితే విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి మంచి క్రీడా కారులుగా తీర్చిదిద్దగలుగుతాం. దేశానికి అవసరమైన క్రీడాకారులను అందించగలుగుతాం. ప్రతి పాఠశాలకు ఒక క్రీడా మైదానం ఉండాలి. ప్రతి సంవత్సరం క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. అప్పుడే పూర్తిస్థాయి లో న్యాయం చేయగలుగుతాం.

మధు పీఈటీ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రైతులకు రుణ సహకారం అందించాలి

సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపూర్ రాముడు



అయిజ: రైతులకు లక్ష రూపాయల వరకు రుణ సహకారం అందించాలని, ఏ పంట సాగుచేసినా ఎకరాకు రూపాయలు 30,000 నుండి 50,000 వరకు ఖర్చు అవుతుందని 5 ఎకరాలు ఉన్న రైతు పంట సాగు చేయాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని సింగిల్‌విండో అధ్యక్షుడు సంకాపూర్ రాముడు అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు.

రైతులకు సబ్సిడీపై ఏమేమి అందిస్తున్నారు?

పంటసాగుకై వేరుశనగ, కంది, వరి తదితర విత్తనాలు అలాగే పంట ఎదుగుదలకు అవసరమైన ఎరువులు సబ్సిడీపై అందిస్తున్నాం.

సింగిల్‌విండో నుండి రైతులకు రుణమాఫీ ఏ మేరకు జరిగింది?

4 విడుతలుగా జరిగిన రుణమాఫీతో రైతులకు న్యాయం చేయగలిగాం. 360 మంది రైతులకు సంబంధించిన 4 కోట్ల 20 లక్షల రూపాయలు మాఫీ అయ్యింది.

సింగిల్ విండో అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

సింగిల్ విండో అభివృద్ధి, రైతుల సంక్షేమానికి పనిచేస్తున్నాం. గోదాం పునర్‌నిర్మాణం, ప్రహరీగోడ నిర్మాణం, మొక్కల పెంపకం, అయిజ సింగిల్ విండో కార్యాలయం ముందున్న షట్టర్ల నిర్మాణంలో భాగంగా పై అంతస్తులో షట్టర్లు నిర్మిస్తున్నాం.

రైతు సేవా కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేశారు?

రైతులకు సింగిల్ విండో కార్యాలయ సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో 4 సొసైటీ కేంద్రాలు ఏర్పాటు చేశాం.

భాషా పండితులకు

పదోన్నతులు ఇవ్వాలి

ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎన్ విజయ్‌కుమార్

లీడర్ వాయిస్



అయిజ: భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎన్ విజయ్ కుమార్ అన్నారు. జీవో నెం.17, 18 లను వెంటనే అమలు చేయాలని 220 మంది విద్యార్థులు ఉంటేనే బాషా పండితులను నియమిస్తామన్న నిబంధనలను ఎత్తివేయాలని కోరారు. భాషా పండితుల సమస్యలు పరిష్కరించి 20 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తోటి ఉపాధ్యాయుల వలే వేతనాలు పొందలేకపోతున్నారని అన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాల్సి ఉందని బదిలీలు, పదోన్నతులు కల్పించి విద్యాభివృద్ధికి సహకరించాల్సి ఉందని అన్నారు.

22న ఉపన్యాస పోటీలు

రాజోలి: మండల కేంద్రమైన రాజోలి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఈ నెల 22న ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీలను తెలంగాణ సోషల్ ఫోరం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

ఇటిక్యాల రూరల్‌లో

సుస్థిర అభివృద్ధి అంశంపై మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 22న మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయ వేదిక భాస్కర్‌రెడ్డి, వెంకోజీ, శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి



పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్న గద్వాల డీఎస్పీ బాలకోటీ

అయిజ: ప్రజలు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని గద్వాల డీఎస్పీ బాలకోటి, శాంతి నగర్ సీఐ వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా వారు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ, పరిసర ప్రాంతాలలో ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుభ్రత పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలవెంకటరమణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత నిలయం ధన్వంతరి ఆలయం

ఆధ్యాత్మికం

అయిజ: ఉత్తనూరు గ్రామంలో వెలిసిన ధన్వంతరి వెంకటేశ్వర స్వామి భక్తుల ఆరాధ్యదైవంగా అశేష పూజలు అందుకుంటున్నాడు. కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. అర్జునుడి మునిమనుమడు అయిన జనమేజయ మహారాజుచే ప్రతిష్ఠితమయ్యారు. తదానంతరం గణపతి ఆశంసాభూతులైన గోపాల దాసులచే ధన్వంతరి వెంకటేశ్వర స్వామి స్తుతింపబడ్డారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారము ద్వారా వేలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుంటారు. ప్రతి నెల పౌర్ణమి రోజున క్రమం తప్పకుండా ధన్వంతరి వెంకటేశ్వరుడి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకిస్తారు. ఈ ఆలయ పరిసరాలు అందంగా తీర్చిదిద్దుతారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఉంటాయి. ఆలయం కుడి ప్రక్కన శివాలయం, ఎడమ పక్కన యాగశాల ఉంది. పచ్చని చెట్లు, పచ్చిక బయళ్ళతో పచ్చగా కళకళలాడుతుంటుంది. మనసుకు ప్రశాంతత, ఉల్లాసాన్ని కల్గిస్తుంది ఇక్కడి వాతావరణం. ఈ ఆలయాన్ని దర్శిస్తే భక్తులకు ఆయురారోగ్యాలు ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆలయంలో భక్తులకు ప్రశాంతత లభిస్తుంది.



పూజలు నిర్వహిస్తున్న పూజారి

వందేళ్లు పూర్తి చేసుకున్న ప్రభుత్వ పాఠశాల



పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

అలంపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల శుక్రవారంతో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని, దీంతో పూర్వపు విద్యార్థులు పాఠశాలలో సమావేశం నిర్వహించారు. సర్పంచు జయరాములును పాఠశాలకు అధ్యక్షులుగా ఎంపిక చేశారు. పాఠశాల పూర్వపు విద్యార్థులు నేడు మంచి స్థాయిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థి ఐపీఎస్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే ఒక వెలుగు వెలుగుతున్నాడన్నారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనంను త్వరలోనే ప్రకటించి ఈ పాఠశాలలో పెద్ద సమావేశం నిర్వహించడం జరుగుతందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యక్షులుగా మాజీ ఎంపీపీ ఆంజనేయులు, సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ సూర్యబాబుగౌడ్‌లను ఎంపిక చే శారు. ఈ కార్యక్రమంలో మార్క్, వెంకటేష్, రమేష్, ఎంపీటీసీ శ్రీకాంత్, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

- కలిసిరాని వర్షాకాలం
- జూరాల నుంచి ఒక్క చుక్క నీరు రాని వైనం
- తొలిసారిగా నిలిచిన ఉత్పత్తి
- సాగు, తాగునీటి అవసరాలకు విడుదల



జూరాల ప్రాజెక్టులో తగ్గిన నీటిమట్టం

(ఆంధ్రజ్యోతి, గద్వాల): జూరాల జల విద్యుత్పత్తికి వర్షాభావ పరిస్థితులు విఘాతం కలిగించాయి. ప్రతియేటా జూన్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమవుతుండగా ఈ సారి జూరాలలో నీరు లేక విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. వర్షాలు కురవడం లేదంటే కృష్ణా నదిపై ఉన్న ఆల్మటి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడం వల్ల విద్యుతX ఉత్పత్తి అయ్యేది. ఈ సంవత్సరం విద్యుత్తు ఉత్పత్తికి జల గండం పట్టుకుంది. వర్షాభావ పరిస్థితులతో జల విద్యుత్తు ఉత్పత్తి నిలిచిపోయింది. కర్ణాటకలోని ఆల్మట్టి, నా రాయణపూర్ ప్రాజెక్టు కింద ఉన్న జల విద్యుత్ కేంద్రాల్లో మాత్రమే విద్యుత్తు ఉత్పత్తి జరుగుతోంది.

తొలిసారిగా ప్రారంభం కాని జూరాల విద్యుత్తు..

ప్రతి సంవత్సరం జూరాల ప్రాజెక్టుకు వచ్చే వరద నీటిని జల విద్యుత్తు కేంద్రానికి జూన్‌లో విడుదల చేస్తారు. కానీ ఈ సారి వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో జూరాల నుంచి జల విద్యుత్తు ఉత్పత్తికి నీటిని విడుదల చేసే అవకాశం లేకుండా పోయింది. 2008-09 నుంచి జూరాల జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తి జరుగుతోంది. ప్రతి సంవత్సరం జూన్ నుంచి ఆక్టోబరు వరకు విద్యుత్తు ఉత్పత్తి చేస్తారు. అక్టోబరులో కూడా జూరాలకు వరద నీరు వస్తే జల విద్యుత్తు ఉత్పత్తి నిరంతరం జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. కానీ ఈ సారి జిల్లాలో వర్షాలు కరవక పోవడం, ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీరు రాకపోవడం వల్ల జూరాల ప్రాజెక్టు నిండ లేదు. దీంతో జల విద్యుత్తు ఉత్పత్తికి నీటిని విడుదల చేసే అవకాశం రాలేదు. జూరాల ప్రాజెక్టు చరిత్రలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కాకపోవడం ఇదే మొదటిసారి.

వరద నీరు రాక.. వర్షాలు కురవక..

జూరాల ప్రాజెక్టుకు వర్షపు నీటితో పాటు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో ఎక్కువగా ఉన్న నీరు వచ్చేది. మరో పక్క ఆల్మటి, నారాయణపూర్ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల నుంచి కూడా నీరు జూరాలకు అధికంగా వచ్చేది. కానీ ఈ సంవత్సరం జూరాలపైన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీరు రాలేదు. కర్ణాటకలో కూడా ఈ సారి వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు ఆల్మటికి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద నీరు వచ్చింది. దీనికితోడు జూరాల సామర్థ్యం 9.657 టీఎంసీలు ఉంటే 7.60 టీఎంసీలు మాత్రమే చేరుకుంది. ప్రాజెక్టులోకి వచ్చిన కొద్దిపాటి నీటిని కుడి, ఎడమ కాల్వలకు, నెట్టెంపాడు, కోయిల సాగర్, భీమా 1,2 లిఫ్టులకు జూలై చివరి వారం నుంచి ఇచ్చారు. నేడు లిఫ్టులను కూడా నీటి సరఫరా నిలిపేశారు. జూరాలలో 2.55 టీఎంసీల నీరు మాత్రమే వాడుకోవడానికి నిల్వ ఉంది. కుడి, ఎడమల కాల్వల ద్వారా సాగుకు నీరందించడానికి అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

సగం నీటిని జల విద్యుత్తుకు విడుదల..

ప్రతి సంవత్సరం జూరాల నుంచి కిందికి విడుదల చేస్తున్న నీటిలో సగం జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి వదులుతారు. మరి ఎక్కువైతే నేరుగా కృష్ణానది నుంచి శ్రీశైలానికి విడుదల చేస్తారు. జూరాల జల విద్యుత్తుకు వినియోగించిన నీరు నేరుగా శ్రీశైలంలో డ్యామ్‌కు చేరుతుంది. ప్రతి యేటా జూరాల నుంచి 145 టీఎంసీల నుంచి 375 టీఎంసీల మేరకు విడుదలైనట్లుగా రికార్డులు చెబుతున్నాయి. అయితే ఈ సంవత్సరం ఇప్పటి వరకు జూరాల గేట్లు తెరచుకోలేదు. ఇలాంటి పరిస్థితి రావడం కూడా ఇదే మొదటి సారి.

2008-09 నుంచి జూరాల జల విద్యుత్తు కేంద్రం మీదు శ్రీశైలానికి వెళ్లిన నీటి వివరాలు

సంవత్సరం	జూరాల నుంచి విడుదలైన నీరు(టీఎంసీల్లో)
2008-09	595.667
2009-10	811.087
2010-11	814.459
2011-12	629.952
2012-13	180.542
2013-14	594.021
2014-15	378.901
2015-16	45.775
2016-17	371.163
2017-18	నిల్

స్థానిక ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు



విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ యాదగిరి

అయిజ: అయిజ తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ నాగేంద్ర చేతుల మీదుగా శుక్రవారం స్థానిక ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభించారు. కొత్తబస్టాండ్ సమీపంలో భరతX నగర్ రహదారిలో వాస్తు నీలకంఠయ్య కుమారుడు మల్లికార్జునX స్వామి వివేకనంద స్థానిక ఉత్పత్తి వస్తువుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. స్థానికంగా తయారైన పేపర్‌ప్లేట్స్, జైలులో తయారయ్యే వస్తువులు, చేతివృత్తులతో ఉత్పత్తి అయిన వస్తువులు, ప్రకృతి వస్తువులు, ఆహార సంబంధిత వస్తువులు దీపావళికి మట్టికుండలు, ప్రమిదలు, ఇలా చేతితో తయారైన ప్రతి వస్తువు ఇక్కడ లభిస్తుందని నిర్వాహకులు మల్లికార్జునX తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పిడి ఓ(లోకల్ ప్రొడెక్ట్ డెవలప్‌మెంట్ అవుట్‌లెట్స్) వ్యవస్థాపకులు భరతX, మాజీ ఎక్లాస్‌పూర్ సర్పంచు నర్సింహరెడ్డి తదితరులున్నారు.

సెమినార్‌కు హాజరుకండి

బీసీ కమిషన్ మెంబర్‌ను ఆహ్వానించిన విద్యావంతుల వేదిక

గట్టు: 20న జరిగే గట్టు మండలంలోని అక్షరాస్యత అభివృద్ధిపై జరిగే సెమినార్‌కు హాజరు కావాలని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడును గట్టు మండల విద్యావంతుల వేదిక సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. గద్వాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీసీ కమిషన్ సభ్యుడిని వేదిక కన్వీనర్ రాజుసాగర్ తదితరులు కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు తప్పకుండా హాజరు అవుతానని హామీ ఇచ్చారు.

సమస్యల సంక్షోభ హాస్టళ్లు



ఆరుబయట స్నానాలు చేస్తున్న విద్యార్థులు



మొండి గోడలకే పరిమితం అయిన మరుగుదొడ్ల నిర్మాణం

- **మరుగుదొడ్లు కరువు**
- **విద్యార్థులు బహిర్భూమికే**
- **మొండిగోడలకే పరిమితమైన నిర్మాణాలు**
- **పొలాలు,రోడ్లు బాట పడుతున్న విద్యార్థులు**

ధరూర్: ధరూర్ మండల కేంద్రంలోని ధరూర్ బీసీ వసతి గృహంలో మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నిఇన్ని కావు గత్యంతరం లేక విద్యార్థులు పొలాల వెంబడి, రోడ్ల వెంబడి పరుగెత్తాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో ఇక్కడ నిర్మించతలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు మొండి గోడలకే పరిమితమైయ్యాయి.గత ప్రభుత్వ హయంలో సంక్షేమ పథకంలో భా గంగా ధరూర్ మండల కేంద్రంలోని బీసీ వసతి గృహానికి 10 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. రూ.6 లక్షల నిధులు మంజూరు కావడంతో కాంట్రాక్టర్ నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణాన్ని స్లాబ్‌లెవల్ వరకు చేపట్టి నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారు. ఇక్కడ పనిచేసిన వార్డెన్‌లు పలుమార్లు అధికారులను, కాంట్రాక్టర్‌లను సంప్రదించిన కాని ఫలితం లేకుండా పోయింది. దీంతో చేసేది లేక విద్యార్థులు బహిర్భూమిని ఆశ్రయిస్తున్నారు. దీనికి తోడు స్నానపు గదులు అసౌకర్యంగానే ఉన్నాయని విద్యార్థులు వాపోతున్నారు.

● ఉప్పేరులోనూ అదే పరిస్థితి

మండలంలోని ఉప్పేర్ ఎస్సీ హాస్టల్‌లోను ఇదే దుస్థితి. పాతగ్రామంలో ఉన్న హాస్టల్ భవనాన్ని నూతన హాస్టల్ భవనంలోకి మార్చారు. కాని అక్కడ పరిస్థితి అధ్వానంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం, రాత్రిళ్లు హాస్టల్ పరిసరా ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండటం దీంతో విద్యార్థులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉండాల్సిన దుస్థితి.

● సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు

సమస్యలు యథాతతంగా ఉంటే హాస్టలల్లో మాత్రం విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందడం లేదంటూ వాపోతున్నారు. రాత్రి వేళల్లో చలికి వణుకుతున్నట్టు తెలిపారు. ధరూర్ బీసీ వసతి గృహంలో గదులు చాలక విద్యార్థులు మిద్దెపై పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.



హాస్టల్‌లో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. కాళకృత్యాలకు బయటికి వెళ్లాలంటే భయంగా ఉంది. రహదారి భయం ఇబ్బందిగా ఉంది

● హనుమంతు 6వ తరగతి

● విద్యార్థుల ఇక్కట్లు వాస్తవమే



హాస్టల్‌లో మరుగుదొడ్ల సమస్య ఉన్న మాట వాస్తవమేనని విద్యార్థులు తప్ప నిసరి పరి స్థితుల్లో బయ టకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు రహదారిపై వెళ్లకుండా జాగ్రతలు తీసు కుం టున్నామన్నారు అధికారుల దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లాం.

● హాస్టల్ వార్డెన్ నర్సింహులు



రాత్రి వేళలో రేంటికి వస్తే మాత్రం నరకం చూడాల్సిందే. సమస్యపై పలు మార్లు వార్డెన్ కు సమస్యను తెలిపిన కాని పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

● రాజశేఖర్ 10వ తరగతి

ఇంటర్వ్యూ

విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ

● కస్తూర్బా ప్రత్యేకాధికారి యాదమ్మ



ధరూర్: కస్తూరిబావిద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల తో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. శుక్ర వారం ఆంధ్రజ్యోతితో ఇంటర్వ్యూలో కసూ_్తరిబా ప్రత్యేకాధికారి యా దమ్మ తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించడం కోసం ఎలా కృషి చేస్తున్నారు?

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిరోజు స్టడీ అవర్స్‌తో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

కస్తూరిబా విద్యార్థుల సంఖ్య ఎంత?

ప్రస్తుతం 218 మంది విద్యార్థులు ఉన్నారు. 6వ తరగతి నుంచి10వ తరగతి విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్య సిస్తున్నారని ఆమె తెలిపారు.

మెను ప్రకారంభోజనాలు అందిస్తున్నారా?

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మెనుప్రకారమే భోజనాన్ని అం దిస్తున్నామని అందులో భాగంగానే అరటి పండ్లతో పాటు కోడిగుడ్లను ఇస్తామని తెలిపారు.

వైద్య పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు?

విద్యార్థులకు జ్వరంతో పాటు వ్యాధులు వస్తే తప్ప నిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళుతున్నామని అలాగే ప్రతి నెలకు ఒకసారి ఇక్కడమెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు మీరిచ్చే సందేశం ఏమిటీ?

తప్పనిసరిగా ప్రతి ఒక్కరు బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, అలాగే నిరుపేదలైన వారికి ప్రభుత్వం కల్పిస్తున్న కస్తూరిబా పాఠశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకుని చదువులో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యా ర్థులకు ఆమె తెలిపారు. అలాగే ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యా యులతో పాటు విద్యార్థులు సహకారం అందించాలని తెలిపారు.

ఎస్‌ఐకి వినతిపత్రం



ఎస్‌ఐకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

గట్టు: మండల పరిధిలోని గ్రామాలలో పిల్లలను పత్తిపొలాలకు చిన్న పిల్లలను ఆటోలో తీసుకెళ్తున్నారని వారిని నిరోధించి వారికి అవగాహన కల్పించాలని మండల బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌ఐవిజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బడిబయట పిల్లలతో పాటు బడికి వెళ్లే వారిని కూడా తీసుకెళ్తున్నారని వారుఎస్‌ఐ దృష్టికి తీసుకెళ్లారు. ఇతర జిల్లాల నుండిపిల్లలకు అడ్వాన్సులు ఇచ్చిపనులకు తీసుకవస్తున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌సాగర్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు హలీంపాష తదితరులు ఉన్నారు.

తట్టును నిర్మూలిద్దాం



ఆరగిద్దలో వ్యాక్సినేషన్ వేస్తున్న వైద్య సిబ్బందితో సర్పంచ్ , తదితరులు

గట్టు: చిన్నారుల పాలిట మహమ్మారిగా మారిన తట్టును నివారించే ందుకు అందరం కృషి చేద్దామని ఆరగిద్ద సర్పంచు జయశ్రీనర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ను ప్రారం భించారు. వైద్యా. దికారులు మాట్లా డుతూ తట్టు, రుబెల్లాను పూర్తిగా నివారించేందుకు ప్రభు త్వం ముందు కొచ్చిందని ఈ ఉద్దేశంతోనే ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ నోడల్ పర్సన్ వరలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి రుకియాబేగం, ఎఎన్ ఎం కళావతి, ప్రధానోపాధ్యాయులు విక్రమసింహాచారి, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వైభవంగా భద్రకాళీ అమ్మవారి పుష్పార్చన



పుష్పార్చనలో పాల్గొన్న మహిళలు

గద్వాలటౌన్: శ్రావణమాసం చివరి శుక్రవారం పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయంలో వీరశైవ మహిళాసమాజం ఆధ్వర్యంలో భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చన , కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గడచిన 6 మాసాలుగా ప్రతి మంగళవారం అమ్మవారికి పరత్యేక భజన నిర్వహిస్తున్న వీరశైవ మహిళలు శ్రావణమాసంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసన్న, సుజాత, గౌరీ, చంద్రకళ, లక్ష్మీ, చెన్నకేశమ్మ, పుష్ప, ఈరమ్మ, హంపమ్మ, వీరశైవ సంఘం అధ్యక్షుడు ఎంపీ. రమేష్‌బాబు, విజయ్‌కుమార్, బస్వరాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవార్ల ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుసురేష్ తెలిపారు. వీటితో పాటు అంభభవాని, కాళికాదేవి ఆలయాల్లో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా కుంకుమార్చనలు నిర్వహించారు.

అలరించిన అన్నమాచార్య సంకీర్తన



అన్నమాచార్య సంకీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

గద్వాలటౌన్: పట్టణంలోని బాలభవన్ ఆడిటోరియంలో స్థానిక కళాకారులు సామవేదం వేణుగోపాలచారి, గాజుల కాశీనాథ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం తాళ్ళపాకఅన్నమాచార్య సంకీర్తనల మహాయజ్ఞం అట్టహాసంగా ప్రారంభమైంది. సమస్తప్రాణకోటికి మూలధారమైన వర్షం సకాలంలో సమృద్ధిగా కురిపించాలని కలియుగదైవం శ్రీవెంకటేశ్వరస్వామిని వేడుకుంటూ ఈ సంకీర్తనల మహాయజ్ఞంను ప్రారంభించినట్లు నిర్వహకులు తెలిపారు. మూడురోజుల పాటు సాగే సంకీర్తనల తొలిరోజు బాలభవన్ విద్యార్థులు చేసిన సంకీర్తనల నృత్యం ఆకట్టుకునేలా సాగింది. ప్రముఖ వాగేయకారుడిగా పేరున్న మహబూబ్‌నగర్ నివాసి గద్వాల చంద్రశేఖర్‌రావు అన్నమాచార్య స్వరార్చన నిర్వహించగా కళాకారులు మూలంపల్లి శుభ, విశ్వనాథ్‌ల కుమార్తె భార్గవి సంకీర్తనల గానం ఆలపించింది. కార్యక్రమానికి వ్యాఖ్యతగా వనపర్తికి చెందిన బైరోజు చంద్రశేఖర్ వ్యవహారించారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో శ్రోతలు, భక్తులు హాజరయ్యారు.

ఇంటర్వ్యూలు పూర్తి

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసియూలో పోసులకై శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. స్టాప్‌నర్సు ఆరు పోస్టులకు గాను 26 మంది, రేడియోగ్రాఫర్ రెండు పోస్టులకు ముగ్గురు, ల్యాబ్ టెక్నిషియన్ ఒకటికి నలుగురు, సెక్యూరిటీ గార్డ్ మూడు పోస్టులకు 7 మంది, ఎఫ్ఎన్ ఓ నాలుగు పోస్టులకు 9, ఎంఎన్ ఓ 4 పోస్టులకు 12 మంది హాజరైనట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఇంటర్వ్యూలను డీఆర్‌ఓ వేణుగోపాల్, డీఎంహెచ్ ఓం మల్లికార్జునప్ప, డీసీఓ ప్రసాద్ రావులు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో మెరిట్, ఇంటర్వ్యూ పద్ధతి ఆధారంగా వారికి ఉద్యోగాలు ఇస్తామని వారు తెలిపారు. తుది జాబితా మాత్రం కలెక్టర్ ఆదేశానుసారంగా నియామకాలు అందుతాయన్నారు.

సహాయ నిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన సరిత, రేణుకలు శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సరితకు 78వేలు, రేణుకకు 22 వేలు మంజూరు కాగా వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, నారాయణదాస్ కిట్టులు ఉన్నారు.

నిండా నీళ్లు.. మనకు కన్నీళ్లు

- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు ఫుల్
- జూరాలలో నీళ్లు నిల్
- నీటి విడుదలపైనే ఆశలు

(ఆంధ్రజ్యోతి,గద్వాల): మహారాష్ట్ర పశ్చిమకనుమల్లో జన్మించిన కృష్ణానది ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలో కలుస్తుంది. బ్రహ్మపుత్ర, కృష్ణ ఉపనదులతో పాటు సరస్వతీ, మలప్రభ, గటుప్రభ ఉపనదులతో కృష్ణానది పారుతుంది. మహారాష్ట్రలో వర్షాలు కురవడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండాయి. జూరాలకు మాత్రం చుక్కనీరు రాని వైనం నెలకొంది. కర్ణాటకలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా రెండు ప్రాజెక్టుల్లో నీళ్లు నిండడం వల్ల కర్ణాటక రైతాంగానికి ఊరట కలిగింది. కానీ ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి చుక్కనీరు రాకపోవడంతో జూరాలతో పాటు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఆల్మట్టి ప్రాజెక్టు ప్రాంతంలో వర్షాలు లేకపోయినా ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు చేరింది. అదనంగా వస్తున్న నీటితో నారాయణపూర్ ప్రాజెక్టు కూడా నిండింది. నారాయణపూర్ ప్రాజెక్టు 37 టీఎంసీలకు గాను ప్రస్తుతం 28 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణ ప్రభుత్వం 15టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్నాటక ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పై నుంచి ఆశించిన స్థాయిలో వరదనీరు రాకపోవడం వల్లనే నీటిని ఇవ్వలేకపోతున్నామని కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు మంచినీటికి ఇబ్బంది పడడంతో పాటు జూరాల కింద సాగవుతున్నటువంటి పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు కురవడం కాని, నారాయణపూర్ నుంచి నీరు విడుదల అయితే తప్ప జూరాలకు భవిష్యత్తు లేదు. ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరున్నా విడుదల చేయడం లేదు. దీంతో జూరాల కింద ఉన్న రైతాంగం సాగునీటి కోసం కన్నీటితో ఎదురు చూడాల్సిన పరిస్థితులు చోటు చేసుకున్నాయి.



మూసి ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు గేట్లు

కేఎల్ఐ ప్రధాన కాల్వ
నిర్మాణానికి మార్గం సుగమం

- ఏళ్ల కాలంగా ఉన్న జఠిల సమస్యకు దక్కిన పరిష్కారం
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాల్వ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కల్వకుర్తి సమీపంలోని రైతులు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శేకర్‌రెడ్డి, పాండుయాదవ్, తిరుపతయ్యయాదవ్ సోదరుల పొలం వద్ద కాల్వ నిర్మాణ పనులు భూ సమస్య వల్ల నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ఆ రైతులతో కాల్వ నిర్మాణ ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నిర్ణిత కాలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, రైతులు సైతం సహకరించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి కోరారు. అందుకు ఆ రైతులు సమ్మతించడంతో ఏళ్ల కాలంగా జఠిలంగా ఉన్న భూ సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రధాన కాల్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్సీ తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సెప్టెంబర్ చివరి నాటికి కల్వకుర్తికి సాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆవంచ వద్ద దుందుభీ నదీపై వంతెన నిర్మాణం పూర్తి కావడంతో మిగతా ప్రధాన కాల్వ నిర్మాణ పనుల్లో ఉన్న సమస్య పరిష్కారమైందన్నారు. కేఎల్ఐ పనులను రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డితో పాటు తాను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఎవరు అడ్డుపడ్డ కేఎల్ఐని పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా నదికి వరద జలాలు రాగానే సెప్టెంబర్‌లో కల్వకుర్తికి సాగునీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అసత్యపు ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఎమ్మెల్సీ వెంట టీఆర్ఎస్‌ఫ్లోర్ లీడర్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, చింతల రమణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు బన్నె శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నెట్ బాల్, త్రోబాల్ పోటీలకు ఎంపిక

నాగర్‌కర్నూల్ అర్బన్: ఉమ్మడి జిల్లాలో నిర్వహించబోయే ఆటల పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న బాల, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారులు తమ ధ్రువీకరణ పత్రాలతో, బోనఫైడ్ తప్పనిసరిగా తీసుకొని మహబూబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్X మైదానానికి చేరుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9440546974 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు

తాడూరు : మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించిన కేసులో వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష నాలుగవ అదనపు న్యాయమూర్తి రాధాదేవి విధించినట్లు నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం తాడూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శంకరయ్య భార్య బంగారమ్మ అదే గ్రామానికి చెందిన అర్జునయ్య ఇద్దరు కలిసి 2013లో శంకరయ్యకు మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించడంతో ఆయన మృతి చెందాడు. ఈ కేసులో వాదోపవాదాల తదుపరి అర్జునయ్యకు కారాగార శిక్షతో పాటు 2వేల జరిమానా న్యాయమూర్తి విధించినట్లు సీఐ తెలిపారు.

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని తొలగించాలి

- కొల్లాపూర్‌లో ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కొల్లాపూర్: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిని వెంటనే విధుల నుంచి తొలగించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేరు వేరుగా సప్తగిరి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్‌లో రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో బారులో బాస్ అనే కథనంపై స్పందిస్తు ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యాక్షుడు కిరణ్ కుమార్, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ మెంట శివకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల గురుకుల పాఠశాలలకు ముఖ్య అధికారిగా ఉన్న సప్తగిరి గుడ్లు, చికెX సరఫరా చేసే కాంట్రాక్టుల వద్ద కాసులకు కకుర్తిపడి విందులు చేసుకొని విద్యార్థుల కడుపుకొట్టే విధంగా నాసీరకం ఆహార పదార్థాలను ప్రోత్సహించే విధంగా వ్యవరించినందుకు అతనిపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యేడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బారులో బాస్ అనే కథనాన్ని ప్రచురించి సప్తగిరి లీలలను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతిని విద్యార్థి సంఘాల నాయకులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నవీX , బార్గవ్, రమేష్, కిషోర్, రజనీకాంత X , లింగస్వామి, శివాజీ, రాంగోపాల్, రవి, హరికృష్ణ పాల్గొన్నారు.



ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఏడుగురు బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

- రూ. లక్ష రికవరీ
- మరో 15 ఏజెంట్లు, 80 మందిని గుర్తించాం
- డీఎస్పీ బాలకోటి

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం ఏడుగురు బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసి వారి నుంచి ఆనX లైనX ద్వారా రూ.లక్ష రికవరీ చేశామని డీఎస్పీ బాలకోటి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని వేణు అపార్టుమెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న సమాచారంతో మొదట నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి సమాచారంతో మరో నలుగురు ఏజెంట్లను గతంలో అరెస్టు చేశామన్నారు. తాజాగా శుక్రవారం గద్వాల పట్టణంలో ఏడుగురు ఏజెంట్లయిన చింతరేవులజగ్గు అలియాస్ జగదీశX , సూరి అలియాస్ సురేష్, కూరగాయల నర్సింహా, పూడూరు శేఖర్, తెలుగు పెద్దనర్సింహా, అయిజ కృష్ణ, నాగరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన నిందితులైన అయిజకు చెందిన రాఘవచారి తరువాత గద్వాలలో ముఖ్య ఏజెంటు జగదీష్, పూడూరు శేఖర్ అన్నారు. వీరి ద్వారా మరో 15 మంది ఏజెంట్లు, 80 మంది ఆడేవారిని గుర్తించామని వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇక్కడి నుండే నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ఆడతారన్నారు. మొదట గెలిచిన వారికి రూ.4, 5లక్షల వరకు అయితే జగదీష్ ఇస్తాడని, అంతకు మించి రూ.10, 15లక్షలు అయితే అయిజ రాఘవాచారి ఇస్తాడని, అంతకు మించి డబ్బులు గెలిస్తే నెల్లూరుకు చెందిన అశోక్ వర్మ ఇస్తాడని, అంతకు మించి గెలిచిన వారికి శ్రీలంకకు చెందిన వారు పంపుతారన్నారు. గద్వాలలో ఈ క్రికెట్ బెట్టింగుల వల్ల ఎంతో యువత సర్వం కోల్పోయి ఆత్మహత్య పాలవడం జరిగిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల జిల్లాలో బెట్టింగులు లేకుండా చూడడమే తమ బాధ్యత అని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, తదితరులుఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు 08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్	- లై
శివసాయి	- జయ జానకి నాయక
మాధవ్	- నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	50	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	40
కాకర	40	బీన్స్	60
బెండ	30	బీట్‌రూట్	60
దొండ	30	పచ్చిమిర్చి	40
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	60
కాలీఫ్లవర్	50	బీరకాయలు	30
క్యాప్సికం	50	దోసకాయ	40

గ్రామాలా.. మురికి కూపాలా?

● డ్రైనేజీలు లేక అవస్థలు
● పొంచి ఉన్న రోగాలు
● పట్టించుకోని అధికారులు



మానవపాడులోని పుచ్చకాయల కాలనీలో నిలిచిన వాన నీరు

మానవపాడు: కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు మురుగు కుంటలుగా మారుతున్నాయి. చాలా గ్రామాల్లో డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే నిలుస్తుంది. కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. మురుగు నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నిర్మించిన సీసీ రోడ్లకు అనుసంధానంగా డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే నిలుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దుర్వాసన వస్తుండడంతో అక్కడ ఉండలేని పరిస్థితి వస్తోందని సమీప గృహాల వారు వాపోతున్నారు. అమరవాయి గ్రామంలో పెద్దఆముదలపాడు వెళ్లే ప్రధానదారిలో డ్రైనేజీ సరిగా లేకపోవడంతో మురుగు నీరు నిత్యం రోడ్డుపైనే పారుతుంది. జల్లాపురం గ్రామ బస్టాండ్ ఆవరణలో చిన్నపాటి వర్షానికే మురుగు కుంటగా ఏర్పడుతుందని వాపోయారు. ఇప్పటి వరకూ సంబంధిత అధికారులు పారిశుధ్య పనులు చేపట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఎంపీడీఓ గారు జర చూడండి



నాగులకుంట వీధిలో ప్రతీ వర్షాకాలం ఇదే సమస్య ఉంటుంది. పలుమార్లు అధికారులకు తెలిపినా ఎవరూ పట్టించుకోవడంలేదు. కొన్నేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు పాడయ్యాయి. దీంతో వర్షం నీరు రోడ్లపై నిలుస్తుంది. దోమల తీవ్రత పెరిగింది. దుర్వాసనతో ఉండలేకపోతున్నాం.

మద్దిలేటి, మానవపాడు నాగులకుంటవీధి

మట్టి రోడ్డైనా వేయండి



పాత తహసీల్దార్ కార్యాలయం వెనుక ప్రాంతంలో వర్షం నీరు వచ్చి చేరుతోంది. రాత్రిళ్లు పాములు తేళ్లు వస్తున్నాయి. వర్షం కురిసినప్పుడల్లా పిల్లపాపలతో జాగారం చేస్తున్నాం. కనీసం వర్షం నీరు వెళ్లేందుకు కాలువలు తీయించాలని కోరుతున్నాం.

గోవిందమ్మ, పుచ్చకాయలవీధి మానవపాడు

వినాయక మండపాలకు అనుమతి తీసుకోవాలి

ఉండవల్లి: మండల కేంద్రంతో పాటు మిగతా గ్రామాలలో 25 న నిర్వహించే వినాయకచవితి పండగ సందర్భంగా మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. నిర్వాహకుడి పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలన్నారు. డీజే వంటి సౌండ్‌సిస్టమ్స్ నిషేధించాలని అన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా రక్షణ కల్పిస్తామన్నారు.

సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు

ఉండవల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్పస్వామి ఆలయ సముదాయంలో ఉన్న సరస్వతీమాతకు శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి సహస్రనామార్చన, కుంకుమార్చనలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఫైర్ స్టేషన్ నిర్మాణానికి కార్యాచరణ పూర్తి



తహసీల్దారుతో సమావేశమైన ఫైర్‌స్టేషన్ అధికారులు

ఉండవల్లి: అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు ఫైర్‌స్టేషన్‌ను త్వరలో అందుబాటులోకి రానున్నదని ఉమ్మడి జిల్లాల డివిజన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, జోగుళాంబగద్వాల జిల్లా ఫైర్ అధికారి రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు. అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు కానున్న ఫైర్‌స్టేషన్‌కు సంబంధించిన భూమి వివరాలను సర్వేనంబరు 268 లో 30కుంటలకు సంబంధించిన దస్త్రాలపై శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మదన్‌మోహన్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వారు తెలిపారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

ఉండవల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని శారీరక, మానసిక వికలాంగులకు వైద్యాధికారులు ఫిజియోథెరపీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం శారీరక, మానసిక, బుద్ధిమాంద్యం గల పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. 50 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీటీ రాంప్రసాద్, ఐఈఆర్పీ రంగప్పలు పాల్గొన్నారు.

త్రీఆర్ పురోగతిపై ఎంఈవో సమీక్ష



విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఉండవల్లి: మండల పరిధిలోని పుల్లూరు పీఎస్, జడ్పీహెచ్ఎస్ బొంకూరు పాఠశాలలను శుక్రవారం ఎంఈవో శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లూరు పాఠశాలలో అన్ని తరగతులను దృశ్యమాలిక ద్వారానే బోధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభను, నైపుణ్యాన్ని పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన బొంకూరు పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సమీక్షలో హెచ్ఎంలు వెంకట్వస్వారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయిజ: అయిజలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు మండల విద్యుత్ అధికారి విలియంకేరీ తెలిపారు. రాయిచూరు రహదారిలో ఉన్న 132 సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని అందుకు సహకరించాల్సిందిగా కోరారు.

విద్యార్థికి చెక్కు పంపిణీ

అలంపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మొదటి స్థానం సాధించిన సందీప్‌కు సర్పంచు జయరాము లు, హెచ్ఎం అనిల్‌కుమార్‌లు శుక్రవారం చెక్కును అందజేశారు. గోర్టీ ఈశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు నగదును అందజేయడం జరుగుతుందని హెచ్ఎం తెలిపారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన సర్పంచ్

అలంపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినరల్ వాటర్‌ప్లాంటును సర్పంచ్ పింఢి జయరాములు, ప్రిన్సిపాల్ హృదయరాజులు ప్రారంభించారు. కొన్నినెలల నుండి విద్యార్థులకు తాగునీటి సమస్య ఏర్పడడంతో ఈ మినరల్ వాటర్‌ప్లాంటు ద్వారా విద్యార్థులకు తాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మహేందర్‌గౌడ్, రామచంద్రయ్య, రాజు, రాములు, రఘువీర్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

వడ్డేపల్లి: మండల కేంద్రమైన శాంతినగర్‌లో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను తీర్చాలంటూ పోస్టల్ ఉద్యోగులు నిరవధిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్లలో 8గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డు ఉద్యోగులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండు చేశారు. ఈ ధర్నాలో నబీసాబ్, బుచ్చన్న, జనార్దన్‌రెడ్డి, సవారన్న, నాగేష్‌గౌడ్, మనోహర్, మద్దిలేటి, నందమయ్య, మద్దమ్మ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల తయారీలో విద్యార్థులకు ద్వితీయ బహుమతి

ఇటిక్యాల: మట్టి వినాయకులను తయారుచేసి పర్యావరణాన్ని కాపాడాలంటూ ఇటీవల జిల్లా కేంద్రంలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల తయారీపై విద్యార్థులకు పోటీ నిర్వహించగా మండలం పరిధిలోని చాగాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందినట్లు పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి వేణుగోపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేసి ప్రశంసాపత్రాన్ని అందించినట్లు వారు తెలిపారు.

ఎన్ఐఓఎస్ మెటీరియల్ పంపిణీ

అలంపూర్: మండల కేంద్రంలోని లైబ్రరీలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఎన్ఐఓఎస్ మెటీరియల్‌ను ఎంపీడీఓ మల్లికార్జున్, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ సామేల్ శుక్రవారం గ్రామాల వీసీఓలకు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో ఈనెల 20న ఎన్ఐఓఎస్ పరీక్షల నిర్వహణ గురించి చర్చించారు. ప్రతి గ్రామంలో 50మందిచే పరీక్షలు రాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీసీఓలు పాల్గొన్నారు.

తట్టు వ్యాధి నివారణ కోసమే రుబెల్లా వ్యాక్సిన్

ఇటిక్యాల: తట్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు రుబెల్లా వ్యాక్సిన్ అని ఇటిక్యాల ఎంఈఓ రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామ పాఠశాలలో వైద్యసిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ ను వేసే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులకు వ్యాధి గురించి వివరించారు. ప్రభుత్వం ఉచితంగా ఎంఆర్ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

మండల కేంద్రమైన శాంతినగర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారులు రూబెల్లా వ్యాక్సిన్ టీకాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీని డిప్యూటీ డీఎంహెచ్ఓ సునిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్‌హుసేన్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అయిజలో ..

అర్హులైన విద్యార్థులందరికి రూబెల్లా వ్యాక్సిన్ టీకా వేయించేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి గిరిధర్ సూచించారు. తట్టు నివారణకై గురువారం నుంచి టీకాలు వేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టీకాలు వేసే కార్యక్రమాలను పరిశీలించారు. అందుకుగాను ఆయా పాఠశాలల యజమాన్యం, ఉపాధ్యాయులు చొరవ చూపి ప్రతి విద్యార్థికి టీకా వేయించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ మాలకొండయ్య పర్యవేక్షణలో శుక్రవారం 3,900 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు తెలిపారు. జిల్లా ఆరోగ్య బోధకులు నాగరాజు శెట్టి రూబెల్లా టీకాపై ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించబడుతోందని తెలిపారు.

● ఇంటర్వ్యూ

పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయులు



మానవపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణంలో భాగంగా నియోజకవర్గానికి 200 ఇళ్లు మంజూరయ్యాయని వీటి నిర్మాణ పనులను పంచాయితీరాజ్ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయులు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఎన్ని గ్రామ పంచాయతీ బిల్డింగులు మంజూరయ్యాయి ?

నియోజక వర్గంలో కొత్తగా 24 గ్రామ పంచాయతీ బిల్డింగులు మంజూరయ్యాయి. ఒక్కో పంచాయతీకి రూ.13 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందులో రెండు బిల్డింగులు పూర్తి అయ్యాయి. మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి.

అంగన్‌వాడీ బిల్డింగులు మంజూరు అయ్యాయా ?

అంగన్ వాడీ బిల్డింగులకు ఒక్కొదానికి 8 లక్షలు మంజూరు కాగా మొత్తం నియోజకవర్గంలో 75 మంజూరయ్యాయి. ఇందులో 30 శాతం శ్లాబ్ వరకు పూర్తి అయ్యాయి.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయా?

నిజమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇది. నియోజక వర్గానికి రెండువందల ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటి నిర్మాణ పర్యవేక్షణను పరిశీలించేందుకు ఆదేశాలు వచ్చాయి.

సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయా ?

నియోజకవర్గంలో ఉపాధి హామీ కింద సీసీ రోడ్లు మంజూరు అయ్యాయి. వీటన్నింటికి 20 కోట్ల 28 లక్షలు నిధులు మంజూరు కాగా మొత్తం ఖర్చు చేశాం. పనులన్నీ పూర్తి అయ్యాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యతX గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెరుపుదాడి

- నాటు వైద్యుడి ఇంట్లో సోదాలు
- రూ.60 వేల మందుల స్వాధీనం
- కేసు నమోదు



పచ్చకామెర్ల వైద్యుడి ఇంట్లో సోదాలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

గోపాల్‌పేట: నాటు వైద్యుడి ఇంటిపై డ్రగ్ఇనX స్పెక్టర్లు దాడిచేశారు. నకిలీ మందులు విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అందిన సమాచారం మేరకు శుక్రవారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో టి.శివకుమార్ అనే పచ్చ కామెర్ల వైద్యుడి ఇంటిపై గద్వాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్, వీఆర్‌వో లక్ష్మయ్యలతో కలిసి సోదాలు జరిపారు. రూ.60వేల నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఇటీవలే గద్వాల జిల్లాలో దాడులు నిర్వహించి 8మందిపై కేసులు చేసినట్లు చెప్పారు. గోపాల్‌పేట పచ్చ కామెర్ల వైద్యుడి ఇంట్లో 15రకాల మందులున్నాయని, 6రకాలు సేల్‌ప్యాక్, 9రకాల ఇతర మందులు న్నాయని వాటిని స్వాధీన పరుచుకొని అతడిపై 1940-18/సీ డ్రగ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఐ బాలకృష్ణ చెప్పారు.

కృష్ణా జలాల్లో పాలమూర్, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దనX రెడ్డి



సమావేశానికి హాజరైన బీజేపీ శ్రేణులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి: కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దీన్ని తాము ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దనX రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ 6 జిల్లాల ముఖ్యనాయకులతో నిర్వహించిన కృష్ణాజలాల సాధన కార్యాచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన మహబూబ్‌నగర్‌కు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించిన 2టీఎంసీల నీటిని ఈరెండు జిల్లాలకే వినియోగిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం, ఇప్పుడు ఇందులో అరటీఎంసీ నీటిని డిండికి తీసుకెళ్లేందుకు అనుమతులిచ్చారని ఆరోపించారు. పాలమూరు నుంచి డిం డికి నీటిని తరలించవద్దని, దీన్ని నిరోధిస్తామని చెబుతూ సీఎంకు లేఖరాసిన జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇప్పుడెందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తిపడి పాలమూరు ప్రజలకు అన్యా యం చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ అన్యాయాన్ని సహించేదిలేదని, దీనిపై ప్రజల్లో అవగాహనపెంచి రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకత్వంలో ఉద్యమిస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని భూములకు ఉద్దేశించిన కేపీలక్ష్మీదేవిగూడెం రిజర్వాయర్‌ని ఎందుకు ప్రారంభించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో బోఫో ర్స్ కంటే 40రెట్ల కుంభకోణం జరిగిందని, దీన్ని శనివారం బట్టబయలు చేస్తానని ప్రకటించారు. బీజేపీ మహబూబ్‌నగర్ జల్లా అధ్యక్షురాలు జి.పద్మజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్‌నేత నాగూరావు నామాజీ, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లాల అధ్యక్షులు నాగం శశిధర్ రెడ్డి, అయ్యగారిప్రభాకర్‌రెడ్డి, ప్రహ్లాదరావు, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు శ్రీవర్ధనX రెడ్డి, రజనీరెడ్డి, కొండన్న, నరసింహులు,రాములు, రతంగ్‌పాండురెడ్డి, బాలరాజు,సుదర్శనX రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాలమేరకు నారాయణపేట మండలం కోటకొండకు చెందిన చంద్రశేఖర్ (36)అనే వ్యక్తి నాగర్‌కర్నూల్‌లో ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. మంగనూరు గ్రామ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లి వైపు వస్తు న్న క్రూజర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

- స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రిలో చికిత్స

గద్వాలక్రైం : కుమారుడికి విద్యాబుద్ధులు నేర్పమని తాము కష్టపడి పనిచేస్తూ ప్రైవేట్ స్కూల్‌కు పంపిస్తే పీఈటీ విచక్షణారహితంగా దాడిచేసి ఆస్ప త్రి పాలు చేశాడంటూ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు రాజేశ్వరి, మహంతప్పల కథనం మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్ధపేటలోని ఇండోఇంగ్లీష్ పాఠశాలలో గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన భరతX 9వ తరగతి చదువుచున్నాడు. శుక్రవారం తమ కుమరుడు కూర్చున్న బెంచీదగ్గర కొందరు విద్యార్థులు తోసులాడుకున్నారన్నారు. ఆ క్రమంలో వారు తోసుకుంటూ తమ కుమారిడి పుస్తకాలపై పడటంతో అవి చిరిగిపోయాయన్నారు. దీంతో తమ కుమారుడు వారిని కోపంతో తిట్టాడని తల్లిదండ్రులు తెలిపారు. దీంతో వారు వెళ్లి పీఈటీకి చెప్పడంతో అతడు కోపంతో వచ్చి తమ కుమారుడిని కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో స్పృహ కోల్పోయాడన్నారు. విషయం బయట పడితే తమ పాఠశాలకు ఇబ్బందులని గ్రహించి సిబ్బంది మూర్ఛ వచ్చిందని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి తమకు సమాచారం అందించి అక్కడి నుంచి జారుకున్నారని వారు తెలిపారు. పిల్లలపై ఇలా విచక్షణారహితంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్‌రెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా విద్యార్థిని మందలించామే కాని కొట్టలేదని తెలిపారు.

రైల్వే బోగి నిర్మాణ కర్మాగారం ప్రారంభం

కృష్ణ: తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోని సైదాపూర్ కడెచూర్ గ్రామాల మధ్యన నిర్మించిన రైల్వే బోగి కోచX కర్మాగారాన్ని కేంద్ర రైల్వే శాఖమంత్రి సురేష్‌ప్రభు శుక్రవారం వీడియో కాన్ఫరెనXస ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. స్థానికంగా ఉన్న శిలాఫలకాన్ని రాయిచూర్ ఎంపీ బీవీ నాయక్, ఎమ్మెల్సీలు అమర్‌నాథ్ పాటిల్, అమరేందర్ పాటిల్‌లు ప్రారంభించారు. రైల్వే కోచX కర్మాగారం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీవీనాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ మల్లికార్జునX ఖర్గే మంజూరు చేసిన ఈ కర్మాగారాన్ని 147ఎకరాల విస్తీర్ణంలో రూ.80కోట్లతో కర్ణాటక ప్రభుత్వం నిర్మించగా నేడు ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కర్ణాటక, హైదరాబాద్ ప్రాంతాల్లోని కార్మికులకు ఈ రైల్వే కోచX కర్మాగారంలో ఉపాధిని కల్పిస్తామన్నారు. ఇక్కడ 470 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కర్మగారం ద్వారా భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగమిచ్చి ఆదుకోవాలని ఎంపీ నాయక్ రైల్వే ఉన్నత అధికారులను కోరారు. కార్యక్రమంలో రైల్వే కోచX అధికారులు విజయ్ ప్రతాప్‌సింగ్, తాలుకా, జిల్లా పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటినుండొక సర్దార్ సర్వాయి పాపన్న రావాలి

- జయంతి వేడుకలో ఆంజనేయులు గౌడ్

గద్వాల రూరల్: రాజుల పాలనను ఎదిరించి ఒక్కొక్క కోటను జయించి గోలుకొండను కొట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసులముగా ప్రతి ఇంటి నుంచి ఆయన స్ఫూర్తితో ఒకరు ముందుకొస్తే ఇక్కడి బంగ్లాలను బద్దలు కొట్టి ఆత్మగౌరవాన్ని కాపాడిన వారమవుదామని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామ సమీపంలోని సీఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీపాలు వెలిగించి పూలమాలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ఆంజనేయులుగౌడ్, ముఖ్య అతిథి కవి, గాయకుడు జయరాజ్‌లు మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ రాజ్యాధికారం చేపడితేనే పేదలకు సాయం చేయవచ్చని గ్రహించి రాజరిక వ్యవస్థను బొందపెట్టడానికి 12మంది మిత్రులతో పోరాటం చేశారని వివరించారు. రాజ్య పరిపాలనలో మహిళలపై అత్యాచారాలు, కులవృత్తులపై పన్నులను సహించలేక చేసిన పోరాటంలో 12మంది నుంచి ప్రారంభమై12వేల మంది వరకు సైనికులు తయారై ఒక్కక్క కోటను జయిస్తూ వచ్చిన ఆయన కోల్కొండ కోటను జయించాడని వివరించారు. 8నెలలు కోల్కొండను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఎదిరించడానికి ఢిల్లీ నుండి పాద్‌షా 50వేల మంది సైనికులను పంపించి యుద్ధం చేయించాడని, ఆ యుద్ధంలో ఓడిపోకూడదని తనంతకు తానే కత్తితో గొంతుకోసుకొని మరణించిన గొప్ప యోధుడు పాపన్న అని వివరించారు. వారసులుగా ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం కోసం బంగ్లాను బద్దలు కొడుదాం

తెలంగాణ రాష్ట్రం అంతా నడిగడ్డ వైపు చూస్తున్నది. 52ఏళ్ల నుండి ఒకే కుటుంబ పాలనకు పట్టం కడుతున్న ప్రజలకు ఆత్మగౌరవం లేదా అని.. మనకు అభివృద్ధికాదు ఆత్మగౌరం ముఖ్యం. దానిని కాపాడుకోవడానికి కలిసి నడుద్దాం.. బంగ్లాను బద్దలు కొడుదాం.. ఇందుకు మనం కత్తి పట్టాల్సిన పనిలేదు నోరు విప్పుదాం.. వారి దోపిడీని వివరిద్దాం అని వివరించారు. వేలకోట్ల కాంట్రాక్టులను దక్కించుకొని దోపిడీ చేస్తున్నారన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రి ఫోన్‌చేస్తే మీ ఇం టిముందు వాలిపోతానని హామీ ఇచ్చారు. దేశంలో 14ల క్షల ఉద్యోగాలుంటే అందులో 6శాతం మంది కూడ బీసీ లు లేరని వివరించారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గట్టుతిమ్మప్ప, అంపయ్య. రామలింగేశ్వర కాంమ్లే, బల్గెర నారాయణ రెడ్డి, గణేష్, రాములు, బీజాపురం ఆనంద్, శేషంపల్లి నర్సింహులు, అభిలాష్, వాల్మీకి, వినోదాచారి, మన్యం, బికె వెంకటేష్, అచ్చన్నగౌడ్, శ్రీధర్ గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

పెంట్లవెల్లి: కృష్ణానదినుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం జటప్రోల్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రైతు కమిటీ ఆధ్వర్యంలో ఐదుగురితో కమిటీని ఏర్పాటుచేశారు. ఎవరైనా ఇసుకను తరలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచ్ నూర్ పాషా, రైతు కమిటీ నాయకులు నాగి రెడ్డి, విఆర్వో కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్స్‌కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలి

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): సమయ పాలన ప్రకారం ముక్కిడిగుండం గ్రామానికి బస్సులను నడపాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నల్లవెల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపో అధికారులకు బస్సులను నడపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కిడిగుండం, నార్లాపూర్, లచ్చనాయక్‌తండా, గేమ్యానాయక్‌తండా, సున్నపుతండా, వడ్డేగుడిసెలు, బోడబండతండా, ఎల్లూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సులు సమయపాలనకు రాకపోవడంతో విద్యార్థులు బడులకు చేరుకోలేకుంటున్నారన్నారు. ఆయా గ్రామాలకు ప్రతిరోజు ఉదయం 6కు, 8కు, 10గంటలకు సాయంత్రం 5కు, రాత్రి 7గంటలకు బస్సులు నడపాలని వారు కోరారు. సోమవారం నుంచి బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటాం అని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజు, గ్రామస్తులు మణినాయక్, రాములు, నరేష్, శంకర్, రాము, మల్లయ్య, కురుమయ్య, రామకృష్ణ, నరేందర్, నాగరాజు, మల్లేష్, రమేష్, అంజనేయులు, ఆశన్న, కొంగరిబాబు, సాయికుమార్, పరమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ సంక్షేమ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి'

కొల్లాపూర్ రూరల్: బాధ్యతాయుత పోస్టులో ఉండి పబ్లిక్‌గా బార్‌లో కాంట్రాక్టర్‌లతో కలిసి మద్యం సేవించిన జిల్లా మైనార్టీ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్‌డి రాజేశ్వరికి ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, రవిలతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వసతిగృహాలకు సరఫరా చేసేవారితో కుమ్మక్కు కావడంతోనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాక తక్షణమే వసతిగృహాల్లో భోజన మెనూపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకుదిగుతామని వారు హెచ్చరించారు.

విద్యార్థులకు పతంజలి శీతలపానీయాల పంపిణీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రుబెల్లా టీకాలు వేయించుకున్న విద్యార్థులకు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్ గౌడ్ శుక్రవారం ఆ సమితి శీతలపానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్‌దేవ్‌బాబా ఆదేశం మేరకు రుబెల్లా వ్యాధి టీకాలు వేయించుకున్న ప్రతి విద్యార్థికి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్ట సురేందర్ ఎంపీటీసీ పల్లె నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌గౌడ్, వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్ , ఉపాధ్యాయులు నరసింహ, మధు సూదన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలి'

పెంట్లవెల్లి: కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని గంటలకు తగు గుర్తింపు ఇచ్చి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సయ్యద్‌పాషా, శేఖర్, జాఫర్, కిషోర్, ఆస్మద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాప్‌లపై ఆకస్మిక తనిఖీ

కొల్లాపూర్: పట్టణంలోని ఎరువుల షాప్‌లపై శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. శబరి ఫర్టిలైజర్, మన గ్రోమోర్ షాప్‌ల్లో రికార్డులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఎరువులను విక్రయిస్తే రైతులకు తప్పనిసరిగా రశీదివ్వాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస్‌రాజ్, కొల్లాపూర్ ఏడీఏ రవి నాయక్, కొల్లాపూర్ ఏవో నాగరాజు, వంగూరు ఏవో తనూజ, వెల్దండ ఏవో మంజుల, పెంట్లవెల్లి ఏవో నరేష్‌లు ఉన్నారు.

పెంట్లవెల్లిలో:

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాప్‌ల్లో శుక్రవారం కొల్లాపూర్ ఏడీఏ అధికారి రవి, కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస రాజులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు నాణ్యత లోపించ రాదు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మంజుల, నరేష్, తనూజ పాల్గొన్నారు.

అందుబాటులో జింకు సల్ఫేట్

కోడేరు: మండల వ్యవసాయ కార్యాలయంలో జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 2.5 టన్నులు జింకు సల్ఫేట్ వచ్చిందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- కొల్లాపూర్‌లో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ
- పాపన్నకు నాయకుల ఘన నివాళి


కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీలో గౌడ సంఘం నాయకులు


పెద్దకొత్తపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కొల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడసంఘం నాయకులు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణకు చేరుకుని అక్కడ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జేవీ.రామారావు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులకు న్యాయం చేయాలని, ఆర్థిక, రాజకీయ, ఉపాధి రంగాల్లో వెనకబడిన గౌడ కులస్తులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లను సభలో వ్యక్త పరిచారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దగాడల సుదర్శన్ గౌడ్, గౌరవ సలహాదారు పి.వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ గౌడ్, నాయకులు పుల్లయ్యగౌడ్, నాగరాజుగౌడ్, శ్రీదేవిగౌడ్, నరేందర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ఉశన్న గౌడ్, రామన్ గౌడ్, ఉమాపతిగౌడ్, గోవిందగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

అర్హులైన కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ వరిదేల కల్లు సొసైటీ సభ్యులు శుక్రవారం ఆర్‌డి రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు ఐదు వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన గీతకార్మికుడి భార్యకు రూ.3వేలు పింఛన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేషన్ నుండి లోన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళ్లు అర్పించారు. పబ నాగరాజుగౌడ్, మాచ ర్ల చంద్రయ్యగౌడ్, పబ బాలయ్యగౌడ్, గౌరం వెంకటయ్య గౌడ్, రసాల శ్రీనివాస్‌గౌడ్, సురగొని సురేందర్‌గౌడ్, పబ ఎల్లగౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

పెద్దకొత్తపల్లి: ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గీతకార్మిక సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గౌడ కులస్తుల తలరాతలు మారడం లేదన్నారు. గౌడ కులస్తులు హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అశోక్‌గౌడ్, బక్కన్నగౌడ్, ఉదయ్ గౌడ్, వెంకటేశ్వరగౌడ్, నాగరాజుగౌడ్, రామ్ చందర్‌గౌడ్, రాజుగౌడ్, బాబుగౌడ్, శంకర్ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.


మైలారంలో పాపన్నకు నివాళి అర్పిస్తున్న రామన్ గౌడ్, భాస్కర్‌గౌడ్

పిల్లలకు టీకాలు వేయించాలి

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15 ఏండ్ల పిల్లలందరికి రుబెల్లా టీకాలను వేయించాలని ఎంపీపీ వెంకటేశ్వరావు, జడ్పీటీసీ సింగారం వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో యంఈవో శ్రీనివాసులు, మండల వైద్యాధికారి మౌనిక, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింల ఓటు బ్యాంకు కోసం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైన టీఆర్ఎస్ ప్రభుత్వం విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సిద్దార్థ, రాజు, శివ, రాములు, రమేష్ రాథోడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్‌నంద శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రవీణ్, మల్లేష్, సాయి, నరసింహా, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ వెంకటరమణ



పెంట్లవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని తహసీల్దార్ వెంకటరమణ శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

రేషన్‌బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం..?

బియ్యం పంపిణీలో ఇప్పటివరకు ఎలాంటి అక్రమాలు జరగలేదు. అక్రమాలకు తావు లేకుండా ప్రతి నెల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అప్పుడప్పుడు రేషన్ షాప్‌లపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న ఫిర్యాదులపై ఎలా స్పందిస్తారు..?

కృష్ణానదినుంచి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఎవరైన తరలిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామ రైతు కమిటీ సభ్యులకు తెలిపాం. అదేవిధంగా వీఆర్వో, వీఆర్ఏలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను పరిష్కారం చేస్తున్నారా..?

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యను పరిష్కారం చేస్తున్నాం. అలాగే రైతులు సమస్యలపై కార్యాలయానికి వస్తే వీఆర్వోకు దరఖాస్తు ఇచ్చి వారి సమస్యను పరిష్కరిస్తున్నాం.

సిబ్బంది కొరత ఎలా ఉంది..?

సిబ్బంది కొరత కార్యాలయంలో చాల ఉంది. ఇంకా ఐదుగురు వీఆర్వోలు, ఒక సీనియర్ అసిస్టెంట్‌ను నియమించాలి. సిబ్బంది కొరత ఉన్నా ప్రజలనుంచి వచ్చే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తునే ఉన్నాం.

మాంసం ధరలు

మటన్ కిలో	:	రూ.440
చికెన్ స్కిన్ లెస్	:	రూ.180
స్కిన్ తో	:	రూ.160
నాటుకోడి కిలో	:	రూ.350

చేపల ధరలు

దూబొచ్చ కిలో	రూ.130
పొందుగ	రూ.350
బొచ్చ	రూ.300
కొర్రమట్టలు	రూ.400

సినిమా గైడ్



నవరంగ్	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: ఫిదా

కూరగాయల ధరలు



టమాట	-50	క్యారెట్	-40
వంకాయ	-30	క్యాప్సికం	-40
చిక్కుడు	-40	దొండకాయ	-40
పచ్చిమిర్చి	-60	దోసకాయ	-30
బెండ	-40	బెనిస్	-50
బీరకాయ	-30	బీట్‌రూట్	-40
కాకర	-30	ఆలుగడ్డ	-30
చోళకాయ	-25	కీరదోస	-30
క్యాబేజీ	-30	ఉల్లి	-30

అపరిశుభ్ర ఆస్పత్రి


పిచ్చిమొక్కలు

- పేరుకే జిల్లా ప్రభుత్వాస్పత్రి
- అపరిశుభ్రతకు మారుపేరు
- ఆస్పత్రి ఆవరణలోనే పందుల స్వైరవిహారం
- కొత్త రోగాలు వచ్చే ప్రమాదం
- చోద్యం చూస్తున్న అధికారులు

గద్వాలక్రైం: అది పేరుకే పెద్దాస్పత్రి. ఇప్పుడు జిల్లా ఆసు పత్రి. కాని ఈ ఆస్పత్రికి ఉండాల్సిన లక్షణాలు మాత్రం ఏ మాత్రం కనబడటం లేదు. ఒకవైపు అపరిశుభ్రత, మరోవైపు పందుల స్వైరవిహారం ఉండగా ఆసుపత్రికి రోగాలు నయం చేసుకోవడానికి వస్తే కొత్త రోగాలు వచ్చే అవ కాశాలు దం డిగా కనిపిస్తున్నాయి. వీటిని పట్టించు కోవ లసిన వారు తమకే మి సంబం ధం లేనట్లు వ్యవహరిస్తున్నారా అర్థం కావడంలేదు కాని ఆసుపత్రి ఆవ రణలో ఈ దృశ్యాలను చూస్తే వారి పనితీరు ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది.


అపరిశుభ్రంగా ఆసుపత్రి ఆవరణ

ఈ ఆసుపత్రికి జిల్లాలోని అన్ని మండలాలనుండి ప్రతి రోజు వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. కాని ఈ ఆసు పత్రికి వచ్చే వారు అక్కడి పరిసరాలను చూసి అసహనానికి గురౌవుతూనే ఉంటారు. కనీస సౌకర్యాలు లేకతీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆసుపత్రి ఆవరణలోనే పందుల స్వైరవిహారం

ఆసుపత్రి ఆవరణలోనే పందుల స్వైరవిహారం చేస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులను, రోగాల బంధువులను తీవ్ర ఇబ్బం దులకు గురౌవుతున్నారు. ఈ విషయమై పలుమార్లు ఆసు పత్రి సిబ్బందికి చెప్పిన పట్టించు కోవడంలేదని దీంతో గత్యం తరం లేక సర్దుకుపోతున్నామని రోగుల బంధువులు ఆంధ్రజ్యోతిలో తెలిపారు.


ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పందుల స్వైరవిహారం

కొత్త రోగాలు వచ్చే అవకాశం

ప్రభుత్వ ఆసుపత్రికి రోగాలు నయం కావడానికి వస్తే కొత్త రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రోగాలు న యం చేసుకోవడానికి వచ్చే వారితో పాటు వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి చుట్టూ కంపచెట్లు, పిచ్చిమొక్కలు వల్ల దోమల తీవ్రత వల్ల రోగాలు దరిచేరుతాయని రోగుల బంధువులు ఆందోళన చెందుతున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

ఇంత జరుగుతున్న ఆసుపత్రి సిబ్బంది తమకేం సంబంధం లేనట్లు వ్యవహ రిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేదల కొరకు ఏర్పాటు చేసిన ఈ ఆసుప త్రికి వచ్చే వారు కొత్త రోగాల భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉన్నది. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి జిల్లా ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.

పాపన్నగౌడు ఆశయాన్ని కొనసాగిద్దాం

గద్వాలటౌన్: సమాజంలో బహుజనులుగా ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి పాలనా అవకాశం దక్కాలని స్వాతంత్ర్యానికి పూర్వమే పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న ఆశాయిన్న కొనసాగించేం దుకు కృషి చేద్దామని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూడూరు అచ్చన్న గౌడు అన్నారు. సర్వాయిపాపన్న జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని గౌడ సంఘం కార్యాలయంలో దివంగత సమరయోధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆలూరు ప్రకాష్‌గౌడు, సురేష్‌గౌడు, శ్రీకాంత్ గౌడు, రాజు, చెన్నగౌడు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోలకు, హెచ్ ఎంలకు ఈ లర్నింగ్

గద్వాలఅర్బన్: పట్టణంలోని ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులకు ఈ లర్నింగ్ ఉంటుందని జిల్లా విద్యాధికారి వేణు గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విడతల వారిగా నిర్వహించే ఈకార్యక్రమానికి సంబందించి బ్యాచ్ లు, తేదీల వివరాలను మండల విద్యా శాఖ కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు. అందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

పరిపాలనలో తుగ్లక్‌ను మించిన కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

గద్వాలటౌన్: ప్రశ్నించే గొంతులకలు నొక్కుతూ రాజరిక పాలన సా గిస్తున్న కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు తుగ్లక్‌ను మ రిపిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఆరోపించారు. శుక్రవారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో ఆయన జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు గోపా ల్‌రావు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేరు కృష్ణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ ఈ నెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా నిర్వహి స్తున్నామన్నారు. ఛలో ఢిల్లీ ఆందోళనకు ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు, ప్రజలు పెద్ద సంఖ్య లో తరలివచ్చి ఆందోళనకు విజయవంతం చేయాలని కోరారు.

నిధులు లేని సమావేశాలేందుకు..?

- కోరం ఉన్నా.. హాలులోకి రాని సభ్యులు
- 21కి వాయిదా వేసిన ఎంపీపీ సుభాన్

గద్వాలరూరల్: గద్వాల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా సమావేశంలో కోరం లేదని ఎంపీపీ సుభాన్ వాయిదా వేశారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు సమావేశ మందిరంలోకి వచ్చారు. అయితే 12గంటలు అయిన గౌరం ఎంపీటీసీ సభ్యులు సమావేశ హాల్‌లోకి రాలేదు. ఎంపీపీ నరేందర్‌కుమార్, ఎంపీపీ ఎంప సుభాన్ సమావేశం ప్రాంభం అవుతుందని ప్రకటించినప్పటికి ఎంపీటీసీ సభ్యులు హాల్‌లోకి కాలేదు. కోరంకు కావల్సిన సభ్యులు బయట ఉన్నారు.అయితే సమావేశంలో కోరం లేకపోవడంతో 21వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2గంట లకు వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ సుభాన్ ప్రకటించారు.


సమావేశంను వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ సుభాన్

మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మకు ఘననివాళి

గద్వాలటౌన్: పట్టణంలో పురాతన కోటలో శుక్రవారం మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. దివంగత మహారాణి విగ్రహానికి తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన సాహితివేత్తలు, కళాకారులను పెంచి పోషించిన గద్వాల సంస్థానం వారసురాలిగా, ఈ ప్రాంతంలో విద్యావ్యాప్తి కోసం మహారాణి చేసిన సేవలు వెలకట్టలేని వన్నారు. ఐదు దశాబ్దాల క్రితం కోటలోని స్థలంతో పాటు కొంత నగదును ఇచ్చి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన సంస్థానాధీశులు ముందు చూపు నేటితరం నాయకులకు ఆదర్శమన్నారు. డీసీసీబీ మాజీ చైర్మెన్ గట్టు తిమ్మప్ప, బల్గెర నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ గణేష్, న్యాయవాది వినోదాచారి, నర్సింహులు తదితరులు ఉన్నారు. మహారాణి విగ్రహానికి గద్వాల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిమ్ పాష, కబడ్డీ నర్సింహులు, క్రీడాకారులు ఉన్నారు. అదేవిదంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ విద్యార్థులు మహారాణి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాగరాజు, జితేందర్, రాజేష్, కిశోర్, సాయి, హరికృష్ణ తదితరులు ఉన్నారు.


మహారాణి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడు

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం

గద్వాలటౌన్: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ స్కూల్ సంబంధించి ప్రవేశాలు 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వయో జనులు, డ్రాప్‌ఔట్ అయినవారు, విద్యా సార్వత్రికరణలో భాగంగా విద్యను కొనసాగించేందుకు ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలన్నారు. ఫీజులను మీ సేవా ద్వారా ఆన్ లైన్ లో చెల్లించాలని వివ రాల కోసం అధ్యాయన కేంద్రంను సంప్రదించాల న్నారు.

చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు

గద్వాలక్రైం: చిన్న పిల్లలను పనిలో పెటుకున్న యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవని డీఎస్పీ బాలకోటి అన్నారు. శుక్రవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొలాల్లో పనుల సమయం ఆసన్న మైందని అందుకే చిన్నారులను కొందరు పనిలో పెట్టుకుంటున్నట్లు సమాచారం ఉందన్నారు. అ యితే ఎవరైతే చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఎట్టి పరిస్థితులో ఉపేక్షించేది లేదని యజమా నులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గణేష్ ఉత్సవాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

- డీఎస్పీ బాలకోటి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ బాలకోటి

గద్వాలక్రైం: గణేష్ ఉత్సవాలను ఏర్పాటు చేయదలచిన వారు తప్ప నిసరిగా పోలీస్‌స్టేషన్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డీఎస్పీ బాలకోటి అన్నారు. శుక్రవారం ఆయన కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ గద్వాలలో గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాల్సిన వారు పోలీస్ స్టేషన్ లో రిజిస్ట్రేషన్ పత్రంలో తప్పనిసరిగా తమ వివరాలను పొందు పరచాలన్నారు. అలాగే విగ్రహాల టెంట్ల వద్ద రాత్రి సమయంలో ఎవరో ఒకరు తప్పనిసరిగా ఉండాలన్నారు. టెంట్ల దగ్గర ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండా లంటే రాత్రిళ్లు దీపాలను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలన్నారు. ప్రజ లకు ఇబ్బందులు కలగకుండా మండపాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన బాధ్యత నిర్వాహకులదే అన్నారు.


జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸........................
2. SGNI ▸........................
3. FTLI ▸........................
4. CPYO ▸........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸........................
2. వేశంమాస ▸........................
3. కాగారారం ▸........................
4. వాదేయంల ▸........................

చెప్పగలరా?





ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి





స్మైల్ ప్లీజ్



ఇంటి
పండుగైనా.. బంధువుల ఇంట వేడు
కైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో
క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా
కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది.
ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా
నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల
హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ
ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది
కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు
అంటే.. ఈ రోజు 'ప్రపంచ
ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును **'మర్డర్'** అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్



టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!!



music sound voice sports
editing reports weather announce

క్రాస్ వర్డ్



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం
చెప్పగలరా? : ఆయువు

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు


(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్ లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ , ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్ , ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్ పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్‌. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
